ఎప్పుడోకాదు ! ★ త్వరలోనే విడుదల



సువర్ణలతా వారి

# సువర్ణమాల

బాలసరస్వతి....
లింగమూర్తి.జోషి.
దొరస్వామి...
సూర్యనారాయణ
రామకృష్ణశాస్త్రి
నటేశయ్యర్
శేషాచలం
స్టూడియో.. నెప్ట్యూన్

★

ఇంకా

మల్లికార్జునయ్య
కౌశండపేలు (బుల్లా)
మలుగుజ్జుశెట్టి
సుబ్బరాయుడు
అనసూయ
శకుంతల
కమలకుమారి
బేబీ వెంకటశేషమ్మ

★

మా రెండో చిత్రం
— నర్తకి —
మనో రంజకమైన
పౌరాణికగాథ

★

కథ,, డైరెక్షను
కాళ్లకూరి
సదాశివరావు



కవి : విద్వాన్ దర్భా వేంకటకృష్ణమూర్తి, ఎం. ఏ.,
సంగీతము : అద్దేపల్లి రామారావు
నృత్యం : అనిల్‌కుమార్ చోప్రా, బి. ఏ. [ఉదయశంకరపార్టీ]
ఫోటోగ్రఫీ : పి. యల్. రాయ్
శబ్దము : రామచంద్రన్
ఆర్టు : గుడవాకర్
ఎడిటర్ : రాజన్

FOR PARTICULARS

Andhra & ceded
**Poorna Pictures.**
Gandhinagar,
Viziawada.

FOR OTHER PARTICULARS

**Suvarnalatha Pitures.**
Regd. Office
39 Mungamuruvari St.
Nellore.

Production Office
No. 1 Car Street
Saidapet, Madra.

షేరుహోల్డర్లు ★
★ త్వరపడండి

మూలధనం — 250000
జారీచేయబడినది — 200000

ఈ కంపెనీ ముఖ్యోద్దేశం సినిమాలు తీయడమే. మొదటి ఫిలిం జూన్ ఆఖరుతో పూర్తవుతుంది. జూలైలో రెండో చిత్రం ప్రారంభిస్తారు. కావున వాటాదారులు తమ షేర్లను జూన్ ఆఖరులోగా చెల్లించవలసిందిగా కోరుచున్నాము. జూన్ ఆఖరుకు షేర్లు క్లోస్ చేయబడునని దయచేసి గమనించవలెను.

*By order of the Working Committee*
**B. D. Prasad Rao,**
*Organising Director.*

# చిత్రజగత్

## బొంబె ఫిలిం మజ్‌దూర్ సంఘం సోషలిస్టుపార్టీ హస్తగతం

ఫిలిం మజ్‌దూర్ సంఘం తృతీయవార్షికోత్సవం మాలాడ్‌లో బ్రహ్మాండంగా జరిగింది. అధ్యక్షులు, ఉపాధ్యక్షులు వగైరాలు క్రొత్తవారిని 1948-49 సంవత్సరానికి ఎన్నుకొన్నారు.

ఫిలిం జనరల్ సెక్రటరీ ఆర్. కే. పాట్నకర్ మొదలగు ప్రముఖులు ఉపన్యసించారు.

ఈ మధ్య ఫిలిం స్టూడియోలను మూసేయటం వల్ల స్టూడియోలలోనుంచే పారిశ్రామిక జనం, ఫిలిం మజ్‌దూర్ సంఘ చాలాకష్టాలకు గురైంది. పారిశ్రామిక సంఘంకో ఫిలిం ప్రొడ్యూసర్లతో ఐక్యం కలుగజేసుకొన్నందువల్ల వారి ఇటువంటి కష్టాలు వచ్చినవి అని మాజీఫిలిం జనరల్ సెక్రటరీ పాట్నకర్ తన ఉపన్యాసంలో తెలియజేశారు. భవిష్యత్తులో రానోయే ఫిలిం సంఘాధికారులు ఈ కష్టాలు పరికట్టి ఫిలిం మజ్‌దూర్ సంఘాయులను పక్షిమునిధి సంగా పరిపెగలరని ఆశిస్తున్నా నని చెప్పారు.

ఫిలిం మజ్‌దూర్ సంఘంలో క్రొత్తగా ఎన్నుకొనబడిన అధ్యక్షుడు 'రోహిల్‌కేన్' ఈయన ఫిలిం ఉద్యోగుల పక్షాన అధ్యక్షుడు, కార్పొరేషనులో సోషలిస్టు సభ్యుడు కూడా.

ఇంతకు ముందు ఫిలిం మజ్‌దూర్ సంఘం కాంగ్రెసువారిచేతులో ఉండేది. ఇప్పుడది సోషలిస్టు యువకుల హస్తగతమైంది. దీన్ని బట్టి చూస్తే సినీ పరిశ్రమ అభ్యుదయ పంథాకు వస్తుందని ఆశించవచ్చా?

★

### "వీర రుద్రమ"

వీరవ్వ కథలు విన్నాం. భాగవతాలు చదివాం. పల్నాటి యుద్ధాలు పాడినాం. వీరబొబ్బిలి కథలు వినిపించాం. పల్లెపల్లెల్లో ప్రాణాలు వడ్డి గళ్లలబట్టి, ఆంధ్రుల పూర్వ వైభవాన్ని దిగ్గిగంటాల వెర్రుంకం వ్యాపించేలట్లు కీర్తించింది ఆంధ్రలోకం.

నేడు ఆంధ్ర చలనచిత్ర లోకానికి ఒక క్రొత్తవెలుగు రాబోతుంది. ఆనే కాకతీయాంధ్ర సామ్రాజ్య చరిత్రలోని ఒక మహా ఘట్టం.

అనుపమాన శౌర్యమూర్తి, సేవాశక్తి పరిపాలనపై దీపించిన ఆంధ్రదేశంలో కాకతీయులవరుస కత్తుల కళ కళంలో మెరసిన "వీరరుద్రమ" విక్రమగాథ. ఈ వీరనారి చరిత్ర చలనచిత్ర రంగానికివచ్చి, మన మహోన్నత వేడుకన్ని వెండితెరమీద చూడలోతాము!

కవి, గాయకుడు, సుప్రసిద్ధ చిత్రకారుడు అయిన కళావతి శ్రీఅడవిబాపిరాజు అనే కాకతీయాంధ్రసామ్రాజ్య చరిత్రలో 'వీరరుద్రమ' వారి ధర్మకత్వంతో రావటం విజయంగా ఆ దృశ్యం అద్భుతం—వారు రచించిన ఆ చరిత్ర చదువుతుంటేనే వళ్లు పులకరింపుగా ఉంటుంది. వెండితెరమీద చూస్తే తన్మయత్వంతో రోమరోమాన పొడుపాతిరేకం విజృంభించదా!

శ్రీ బాపిరాజుగారు ఫిలిం పరిశ్రమకు పూనుకోవడం ఆంధ్ర కళాపిపాసికి సన్మార్గం. ఆంధ్రాభ్యుదయానికి రహదారి.

—ఉత్పల సత్యనారాయణాచార్య

---

## లోకాభిరామాయణం

(మొదటిపేజీ తరువాయి)

అంగీకరించలేదు. ప్రపంచరాజ్య సమితిలో అమెరికా చాలా గూడుపుఠాణీచేసి విభజనకు అనుకూలముగా వోటునంపాదించింది, అయినా ప్రతిపాన్ని అమెరికా లెక్క చేయలేదు.

కడకు విభజనవద్దని అమెరికాయే తిరిగి తీర్మానించింది. కారణం?

పాలస్తీనా విభజనను బ్రిటిషు అమలుపరచదు. ప్రపంచసమితి మిలిటరీ అక్కడకుపెట్టి విభజన చేయించవలెను. యిది ఆరేబియాలో అమెరికాకు అపాయకరం. ఇంతవరకు అమెరికా అన్నిదేశాలకంటే ఆరేబియాన్నప్తిలో ఉచ్ఛస్థాయిలో వుంది. అనేక అమెరికన్ సంస్థలు—కళాశాలలు—వైద్యశాలలు ఆరేబియాలో వర్ధిల్లుచున్నవి. అదంతా యూదిదలోపోవిన పన్నీరవుతుంది.

అదిగాక అక్కడి ఆయిల్‌ముఖ్యం. అమెరికాకొరకే అది అవసరంకాదు. పశ్చిమ యూరపుకు అర్థంటుగా సప్లయి కావలెనంటే అదే ఆధారం, ఇక పదిసంవత్సరాలలో ప్రపంచపు ఆయిల్ డిమాండ్ నూటికి 40 పాళ్లు పెరుగుతుంది. లోకానికి ఆయిల్ విరివిగా ఇక అమెరికా సప్లయి చేయలేదు. అందువల్ల మధ్యప్రాచ్యం (అరేబియ పర్షియా) లోని ఆయిల్‌నిధి ప్రధానం. దానికి చాల ముఖ్యమైనది.

1947 మొదలు 1951 వరకు విదేశీ ఆయిల్ కంపెనీలు 186కోట్ల డాలర్లు ఖర్చుపెట్టి యంత్రాలు స్థాపించెదరు. 1951లో రోజు 1 కోటి 50 ఆయిల్ బారెల్స్ ఉత్పత్తి అవుతుంది. మార్షల్ ప్లానుకు ఈ ఆధారం అవసరంగా కావలెను.

అంతేగాక ఈ ఆయిల్ రష్యాకు వెళ్లరాదు. మధ్య ప్రాచ్యంలోకి రష్యా మిలిటరీ ఏవిధంగానూ రాకూడదు. రష్యా పటాలం రాగానే, దానికి సప్లయిమార్గం కావలెను. ఈరాన్ (పర్షియా) ద్వారా మధ్యప్రాచ్యంలో, ఆమార్గాన్ని వేయడానికి రష్యా ప్రయత్నిస్తుంది. ఇదని జరుగరాదని అమెరికా ధృఢసంకల్పం.

అమెరికా, బ్రిటిష్, ఫ్రెంచి, డచ్, విదేశీ ఆయిల్ కంపెనీల కంట్రాక్టులు అరేబియాలో 1999లో ఆఖరవుతవి.

అదీ సమాచారం.

❊

నటరాజా! ఇక మీద ఆ కలం చిందులు కావవు. సర్వతంత్ర స్వతంత్రుడైన పత్రికారచయిత ఒకరు ఈ ప్రపంచం వదలి పోయినారు. అతడు నడిపిన పత్రికపేరు "సోషల్ రిఫార్మర్" (సంఘసంస్కారి.)

సంఘమే కాదు — రాజనైతికజీవనంకూడా సంస్కారమెరిగి వర్తించవలెనంటున్న నటరాజా భావాలను—ఊహాలను గుర్తెరుగదలంచినచో, శ్వాసలో ఆయన రచనలనంపుటిని స్మారకంగా అచ్చు వేయించదలచుకున్నాం.

'హిందూ'లో పని చేసి, పిదప 'టైమ్స్ ఆఫ్ ఇండియా'కు సంపాదకీయాలు వ్రాసి—'ఇండియన్ డెయిలీ మెయిల్'లో సంపాదకుడై—దాని కాపిటలిస్టు ప్రాపు—యజమానుల చేతకాలా సంప్రదాయాత్మకమైన లేఖవ్రాసి—విరమించుకుని—నటరాజా సంస్కారిని స్థాపించి—మహాత్మా గాంధీపంటివారలను స్తుతిస్తూ పాత్రికేయ లోకంలో వ్యక్తిత్వాన్ని నిలబెట్టినారు.


'సంస్కారి'నిష్పక్షపాతంగా వైనా—దానిపాతగాదే—వసుధైక కుటుంబంకావాలనే ఆశ విశేషం.

'సంస్కారి' కోసం ఎవరు అనుసరించగలరు, ఆ ఉద్యమం పూర్తిగా నిర్మూలించదు—మనదేశం అంత గొప్పది కాగలదు అని నమ్మకం.


నెల్లూరు ★ నవ్వులగూర్చే

మణీటాకీస్‌లో నాలుగోవారం

మనసూ మనసూ కలవాలేగాని మహేంద్రుడే దెదురొడ్డినా మమతను మార్చి మరొకరిని ప్రేమించేటట్టు చేయలేదని రుజువు పరచే చిత్రం.



కవి సముద్రాల ★ ఛాయ శ్రీధర్ ★ కళ మీనాక్షి ★ స్టూడియో న్యూటోన్

నాట్యం రాఘవయ్య ★ సంగీతం పెంచలయ్య వెంకటేశ్వరరావ్ ★ ఆర్టు ఎస్. వి. ఎస్.

ప్రతిభావారి

బాలరాజు

నటవర్గం

వరలక్ష్మి, అంజలీదేవి, నాగేశ్వరరావు, శివరావు, గాదేపల్లి, కృష్ణవేణి

ప్రొడ్యూసరు - డైరెక్టరు:— జీ. బలరామయ్య

విద్యావిహీన నీదలుపాటే యవ్వనంతో సీత బాలరాజుమీద పదుమారు దేయి వేసినా వదలదు. మెకలదు! ఏమి చేస్తుంది పాపం! మీరుచూచి సలహా చెప్పండి.

మణీటాకీస్‌లో మరల మ్యాటినీలు ప్రారంభించబడినవి — 15—5—48 మొ॥ 16—5—48 వరకు ఉదయం 9 గంటలకు పంచరంగుల ఇంగ్లీషుఫిలిం — "BLOSSOMS IN THE DUST"
Green Garson & Walter Pidgeon


Printer, Publisher & Managing Editor N. V. Rama Naidu, Zamin Ryot Power Press 99 Thipparajuvari St, Nellore.